# తొలి వెలుగు

ఆదివారం,
17 అక్టోబర్ 2021
www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## గుండెలవిసిపోయే..!



మెక్సికో, తొలివెలుగు:
మెక్సికో సమీపంలో..అమెరికా అరిజోనా సరిహద్దుల్లో మనసును మెలిపెట్టే దృశ్యం ఒకటి అక్కడి సైనికుల కంటపడింది.ఇద్దరు ముద్దులొలికే చిన్నారులు.ఒకరికి వయసు 4, మరొకరికి 6 ఏళ్లు.మొరోలిస్ డ్యాం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/




# మందు 'బంధు'

## 11 రోజులు..14వందల కోట్లు

హైదరాబాద్,తొలివెలుగు:



ఓవైపు అప్పులు..ఇంకోవైపు సంక్షేమ పథకాలు..అప్పులు పెరుగుతున్నాయి గానీ,రాబడి అంతంత మాత్రంగానే సాగుతోంది.ఆఖరికి ప్రభుత్వ భూములు అమ్ముతున్న పరిస్థితి.ఏం చేయాలా అని ఆలోచించి మందుబాబులపై పడినట్లు ఉన్నారు.గత 11 రోజుల్లో రూ.14వందల కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయంటేనే అర్థం చేసుకోండి..రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో.మద్యం అమ్మకాల ప్రోత్సాహం ఎలా సాగుతోందో. మామూలుగా పండుగ రోజుల్లో వందల కోట్ల బిజినెస్ జరగడం కామన్.దసరా రోజున కూడా రూ.100 కోట్లకు పైనే రాబడి వచ్చింది.దీన్ని బట్టి చూస్తే.. తెలంగాణ ప్రభుత్వంలో రోజూ పండుగే అన్నట్లుగా ఉంది.కేవలం 11 రోజుల్లోనే రూ.14వందల కోట్లు అంటే మాటలా.రోజుకి రూ.వంద కోట్లకు పైనే మందు బాబుల నుంచి రాబట్టారు. రోజు రోజూకీ ఈ లెక్క పెరుగు తోందే గానీ తగ్గడం లేదు. రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు 53శాతం పెరుగగా లిక్కర్ సేల్ 34 శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ నెల ముగిసేలోగా సుమారు 3 వేల కోట్లకు పైగానే అమ్మకాలు జరుగుతాయని అధికారుల అంచనా.గతేడాది

**పూర్తి కథనం..** https://tolivelugu.com/






హైదరాబాద్,తొలివెలుగు:
ప్రశ్నిస్తే అసహనం..నిలదీస్తే ప్రతీకారం.. ఏడేళ్లుగా కేసీఆర్ సర్కార్ చేస్తున్నది ఇదే.వింటేసరి..లేదంటే బెదిరింపులు,ఆపై అక్రమ కేసులు..అందరి నోళ్లు మూయించేందుకు అదో తారక మంత్రం.ప్రతిపక్షాలు మంచి చెప్పినా వినకుండా,అసెంబ్లీలో అయి తే అసలు మాట్లాడే అవకాశమే లేకుండా చేస్తూ 'బల' ప్రయోగం చేసే కేసీఆర్ సర్కారు కు.. దిమ్మ తిరిగే షాక్ తగిలింది.ప్రభుత్వ పథకాలైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ అమలులో అవకతవకలు జరుగుతున్నాయంటూ ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు బీజేపీ ఎమ్మెల్యే

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# స్కీం..స్కాం

## తేల్చిన విజిలెన్స్ కమిషన్

- రాజాసింగ్‌ను అవహేళన చేస్తే..
- స్కీంలో స్కామ్‌లు నిజమే
- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లలో..!
- రివర్స్ గేర్‌లో తాకిన విజిలెన్స్ బాణం
- 43 మంది రెవెన్యూ తిమింగలాలు

# నేనే బాస్.. ఎనీ డౌట్స్?



ఢిల్లీ, తొలివెలుగు:
ఒకే ఒక్క డైలాగ్‌తో సీనియర్ల నోటికి తాళం వేశారు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ. తానే పూర్తిస్థాయి అధ్యక్షురాలినని తేల్చి చెప్పేశారు.దీంతో ప్రస్తుతానికి అధ్యక్ష పదవిపై వస్తున్న విమర్శలకు చెక్ పడినట్లయింది. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, త్వరలో జరగనున్నఅసెంబ్లీ ఎన్నికల్లో వ్యూహాలపై చర్చించేందుకు ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ,ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ,రాజస్థాన్, ఛత్తీస్ గఢ్,పంజాబ్ సీఎంలు,ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సోనియాగాంధీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# తుది వీడ్కోలు



ఖమ్మం,తొలివెలుగు:మావోయిస్టు నేత ఆర్కే అంత్యక్రియల ఫొటోలను మావోయిస్టు పార్టీ విడుదల చేసింది.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు అంత్యక్రియలు పూర్తి అయినట్టు ప్రకటించారు. తెలంగాణలోని పామేడు–కొండపల్లి సరిహద్దు ప్రాంతాల్లో ఆర్కే అంత్యక్రియలు జరిగినట్టు తెలుస్తోంది. అంత్యక్రియలకు భారీగా మావోయిస్టులు హాజరయ్యారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కారెక్కే ముహూర్తం!



హైదరాబాద్,తొలివెలుగు:
మాజీ మంత్రి మోత్కుపల్లి ఎట్టకేలకు గులాబీ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు.టీఆర్ఎస్‌లో చేరేందుకు ముహూర్తం నిర్ణయించుకున్నారు.సోమవారం ఆయన కారెక్కబోతున్నారు.దళిత బంధుపథకంతెరపైకి వచ్చినప్పటి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఓట్లు లేకుంటే.. ఫాంహౌజే!



హుజూరాబాద్,తొలివెలుగు:హుజూరాబాద్ ఉప ఎన్నిక దగ్గర పడేకొద్దీ మాటల తూటాలు మామూలుగా పేలడం లేదు.ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్,బీజేపీ నేతల మధ్య డైలాగ్ వార్ గట్టిగా నడుస్తోంది.తాజాగా కమలాపూర్ మండలం కొత్తపల్లిలో పర్యటించారు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఓట్లుంటేనే కేసీఆర్ బయటకు వస్తారని..లేకపోతే

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మిస్టర్ కూల్.. హాట్ రివెంజ్

దుబాయ్, తొలివెలుగు:



ఎట్టకేలకు చెన్నై రివెంజ్ తీర్చుకుంది. 2012 ఐపీఎల్ ఫైనల్ లో ఓడించినందుకు..2021 ఫైనల్ లో కేకేఆర్ కు ఓటమి రుచి చూపించింది.చెన్నై ఇచ్చిన193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక చతికిలబడింది కోల్‌కతా.తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై ఓపెనర్లు అదరగొట్టారు.అసలు జార్ఖండ్ డైనమైట్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం ఇవ్వకుండానే ప్రత్యర్థికి భారీ టార్గెట్ నిర్దేశించారు చెన్నైటాపార్డర్. అటు..భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఓపెనర్లు శుభ్ మన్ గిల్,వెంకటేష్ అయ్యర్ మాత్రమే ఆకట్టుకున్నారు. మొదటి ఓవర్ దీపక్ చాహర్ వేయగా..ఆరు పరుగులు ఇచ్చాడు. రెండో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# పోటెత్తిన వరద



శ్రీశైలం,తొలివెలుగు:భారీ వర్షాలకు ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి.ఎగువ నుంచి వరదనీరు పోటెత్తడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. అంతకంతకూ వరదనీరు వస్తూ ఉండడంతో 2గేట్లుఎత్తి నీటిని దిగువకు వదిలారు అధికారులు. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీరు చేరుకుంది.ఇక శ్రీశైలం నుంచి వరదనీరు వస్తుండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ?10 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఉరిమురిమి.. భయపెడుతోంది

హైదరాబాద్,విశాఖ,తొలివెలుగు:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంప్రభావంతోతెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్‌లో కుంభవృష్టి వాన పడింది. ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయం అయ్యాయి.అంబర్ పేటలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఓయూ పరిధిలోని మోహినీ చెరువు నుంచి వస్తున్న వరద తాకిడికి అంబర్ పేట,పటేల్‌నగర్,ప్రేమ్‌నగర్ కాలనీల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది.ఆదివారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఎల్లో అలర్ట్ జారీ అయింది.రాష్ట్రంలో అత్యధికంగా సూర్యాపేట జిల్లాలోని నాగారం మండలంలో 95 మిల్లీమీటర్ల





- వణికిస్తున్న అల్పపీడనం
- తెలుగు రాష్ట్రాల్లో ముసురు
- కొన్నిచోట్ల కుండపోత,వరద
- జలమయంగా హైదరాబాద్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## గ్రేట్ వాల్ ఆఫ్

# ఇండియా



ఢిల్లీ, తొలివెలుగు:
టీమిండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ను బీసీసీఐ నియమించింది.2023 వరల్డ్ కప్ ముగిసే వరకు కూడా టీమిండియా హెడ్ కోచ్‌గా ద్రవిడ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఉన్న హెడ్ కోచ్ రవిశాస్త్రి..టి 20 వరల్డ్ కప్ తరువాత రాజీనామా చేయనున్నారు.ఇప్పటికే ద్రవిడ్‌తో సౌరవ్ గంగూలీ, జయేషా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆర్టీసీ బస్సు..వరదలో గల్లంతు

ఎర్నాకుళం, తొలివెలుగు: భారీ వర్షాలకు కేరళ అల్లాడిపోతోంది. ఐదు జిల్లాల్లో రెడ్అలర్ట్ జారీ అయింది.ఎర్నాకుళం,ఇడుక్కి, పథనం థిట్ట, కొట్టాయం,త్రిశూర్ జల్లాల్లో అతి భారీ వర్షాలు పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు వరదనీటిలో నానుతున్నాయి. ఆదివారం కూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు.కొట్టాయంలో ఓ కారు కొట్టుకు పోతుండగా స్థానికులు గమనించి తాడు సాయంతో పట్టుకున్నారు. అలాగే పూంజార్ ఏరియాలో ఆర్టీసీ బస్సు వరదనీటిలో చిక్కుకు పోయింది. ప్రయాణికులను స్థానికులు కాపాడారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రైలులో పేలుడు..జవాన్లకు గాయాలు

రాయ్ పూర్,తొలివెలుగు: ఛత్తీస్ గఢ్ రాజధాని రాయ్పూర్లో ఆగి ఉన్నరైలులో డిటోనేటర్లు పేలాయి.ట్రైన్ లోతరలిస్తున్న డిటోనేటర్లు ప్రమాదవశాత్తు పేలటంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో ఆరుగురు సీఆర్పీఎఫ్ జవాన్లు గాయపడ్డారు. వారిని రైల్వేఆసుపత్రికి తరలించి చికిత్సఅందిస్తున్నారు.పేలుడుకు గల కారణాలను గుర్తించే పనిలో ఉన్నారు అధికారులు.

## హుజూరాబాద్..నో ఎగ్జిట్ పోల్స్!

హైదరాబాద్,తొలివెలుగు: హుజూరాబాద్ ఉపఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీచేసింది. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రకటించవద్దని స్పష్టం చేసింది.ఈ మేరకు వాటిపై నిషేధం విధిస్తున్నట్టు తెలిపింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం అక్టోబరు30 రాత్రి 7.30గంటల వరకు ఎగ్జిట్పోల్ నిర్వహించొద్దని తేల్చి చెప్పింది.ప్రింట్,ఎలక్ట్రానిక్ వంటి ఏ మీడియాలోనూ ప్రసారం చేయవద్దని,ప్రచురించవద్దని ఆదేశించింది.సోషల్ మీడియాలో కూడా వెల్లడించొద్దని ఆదేశించింది. నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అదే బాదుడు

హైదరాబాద్,తొలివెలుగు:వాహనదారులపై చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏమాత్రం కనికరం చూపడం లేదు.పైసా నష్టపోయినా ప్రాణం పోయినట్టుగా విలవిలలాడిపోతున్నాయి.వరుసగా మూడో రోజు కూడా రేట్లను పెంచేశాయి.శనివారం లీటర్ పెట్రోల్,డీజిల్ 35 పైసల చొప్పున బాదేశాయి.తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.105.49కు చేరింది.డీజిల్ రూ.93.22 కు పెరిగింది.ఆర్థిక రాజధాని ముంబైలో పెట్రోల్ రూ111.43కు చేరగా.. డీజిల్ రూ. 102.15 పలుకుతోంది. హైదరాబాద్లో లీటర్ పెట్రోల్ ధర రూ.109.73,లీటర్ డీజిల్ ధర రూ.102.80గా ఉంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కరోనా తగ్గింది..కానీ?

ఢిల్లీ,తొలివెలుగు:కరోనా కేసులు భారీగా దిగొచ్చాయి.పండగ వేళ కావడంతో పరీక్షలు చేసుకున్నవారి సంఖ్య తక్కువగా ఉండటంతో కేసులు కూడా దిగి వచ్చాయి.దేశ వ్యాప్తంగా 9.23 లక్షల మంది కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకోగా..15,981 మందికి పాజిటివ్గా తేలింది.ఏడు నెలల తర్వాత ఇంత తక్కువ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే మొదటిసారి.ఇక గడచిన 24 గంటల్లో కొత్తగా166 మంది ప్రాణాలు కోల్పోయారు.17,861 మంది మహమ్మారి నుంచి కోలుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ హోవెల్లడించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఫాన్ గుర్తుకు ఓటేస్తే..!

మంగళగిరి,తొలివెలుగు: రాష్ట్రాన్నిఅంధకారాంధ్రప్రదేశ్ గా మార్చేసారు జగన్. ఫ్యాన్ గుర్తుకి ఓటేస్తే ఇంట్లో ఉన్నఫ్యాన్ ఆగి పోయిందని టీడీపీ ఎమ్మెల్సీ నారా లోకేష్ సెటైర్లు వేశారు. ఒక పక్క విద్యుత్ ఛార్జీల పెంపు పేరుతో బాదుడే బాదుడు.మరోపక్క విద్యుత్ కోతలతో అంధకారం.బొగ్గు కొరత ఏర్పడుతుంది జాగ్రత్త పడండని 40 రోజుల ముందే కేంద్రం హెచ్చరించినా తాడేపల్లి ప్యాలస్ లో నిద్రపోతున్న జగన్లో చలనం లేదని ఆరోపించారు లోకేష్.రూ.200 కోట్లకు పైగా సొంత మీడియాకి ప్రకటనల రూపంలో దోచిపెట్టిన మీరు..బొగ్గు ఉత్పత్తి సంస్థలకు చెల్లించాల్సిన రూ.215 కోట్ల బకాయిలని చెల్లించకపోవడం దారుణమన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అక్కిరాజు హరగోపాల్..

# ఆర్కే ఎలా అయ్యాడు?





తొలివెలుగు ప్రత్యేకం

ఖమ్మం,తొలివెలుగు:

ప్రతిపేరుకు ఓఅర్థం ఉంటుంది. అర్థం చేయించేందుకు కావాల్సిన కథ ఉంటుంది.కానీ కొన్నిపేర్లకు మాత్రం ఏదోతెలియని బలం ఉంటుంది.చరిత్రను మలుపు తిప్పే శక్తి ఉంటుంది.అలాంటి కోవకు చెందిన పేరే రామకృష్ణ అలియాస్ ఆర్కే.ఇంతకి అక్కిరాజు హరగోపాల్ కు ఆర్కే అనే పేరు ఎలా వచ్చింది?ఆ విషయం ఇప్పటి వరకు చాలా మందికి తెలియదు. కానీ అదో పెద్ద కథ.మావోయిస్టు పార్టీకి సంబంధించిరామకృష్ణ అలియాస్ ఆర్కే అంటే ఏదో ఎవరో ఒకరి పేరుకాదు.ఎవరూ గుర్తించ కూడదని ఎవరుపడితే వారు పెట్టుకునే మారుపేరు అసలే కాదు. ఆర్కే అంటే పేరు కాదు ఓ బ్రాండు. అవును..మావోయిస్టు పార్టీలో అతికొద్ది మందికి మాత్రమే దక్కే అరుదైనగౌరవం. రాష్ట్ర కార్యదర్శి ఎవరైనా..ఆర్కేనే! రామకృష్ణ అలియాస్ ఆర్కే..తెలుగు రాష్ట్రాల్లోఎప్పుడైనా మావోయిస్టుల ఉదంతమో..నక్సలైట్ల ప్రాబల్యం గురించో చెప్పుకోవాల్సి వస్తే అది ఈ పేరుతోనే మొదలయ్యేది. అందుకు ప్రత్యేక కారణం ఉంది మావోయిస్టు పార్టీ రాష్ట్ర సెక్రెటరీగా ఉన్న ఎవరైనా అలియాస్గా రామకృష్ణఅని పెట్టుకునేవారు. అందుకే గతంలో పీపుల్స్ వార్ పార్టీ నుంచి ఈ పేరుతో ఏదైనా ప్రకటనో,సమాచారమో వినబడితే.. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అలర్ట్ అయ్యేవారు.అంతటి పవర్ రామకృష్ణ అలియాస్ ఆర్కే పేరుది.

**ఆర్కే పేరునే పెట్టుకోవడం ఎందుకు?**

చెన్నారెడ్డి ప్రభుత్వం హయాంలో.. వరంగల్ లో ఓ మేజర్ ఎన్ కౌంటర్ జరిగింది.ఆ సమయంలో పార్టీలోనే పుట్టి పెరిగిన 11 ఏళ్ల బాలుడు రామకృష్ణ రెడ్డి చనిపోయాడు. అప్పటి నుంచి ఆ బాలుడి వీరమరణానికి గుర్తుగా ఆంధ్ర ప్రదేశ్లో మావోయిస్టు పార్టీకి రాష్ట్ర సెక్రెటరీగా ఎవరు వచ్చినా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆదుకోని ఆత్మనిర్భర్!

ఢిల్లీ,తొలివెలుగు:




చైనా వస్తువులపై ఆధార పడటాన్ని తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు పెద్దగా ముందుకు సాగడం లేదు.స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యం నెరవేరుతున్నట్టు కనిపించడం లేదు.గత ఏడాది జరిగిన గాల్వాన్ సైనిక ఘర్షణ తర్వాత చైనా నుంచి దిగుమతులను తగ్గించడానికి మోదీ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది.కానీ పరిస్థితులు అందుకు విరుద్ధంగా తయారు కావడం ఆందోళన కలిగిస్తోంది. చైనాతో భారత వాణిజ్య లోటుమళ్లీ క్రమంగా పెరుగుతోంది.గడిచిన 9 నెలల్లోఇది 48.66బిలియన్ డాలర్లకు పెరిగింది.గతేడాది మొత్తం 44.02 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు నమోదు కాగా..ఈ సారితొలి తొమ్మిది నెలల్లోనే ఆ మార్క్ను దాటేసింది.మరో మూడు నెలలు ఇంకా మిగిలే

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మా 35 వేల కోట్ల మాటేంటి?

ముంబై, తొలివెలుగు:

ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ కేంద్రానికి చురకలు అంటించారు.బొగ్గుకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.3 వేలకోట్ల గురించి కేంద్రం తమపై పదేపదే ఒత్తిడి తెస్తోందని ఆరోపించిన పవార్..తమ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బకాయిల గురించి మాత్రం మాటైనా మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు.తాము బకాయిలు చెల్లించక కేవలం 10-12రోజులు మాత్రమే ఆలస్యమైందన్న శరద్ పవార్..జీఎస్టీ కింద తమకు రూ.35వేల కోట్లు నెలల తరబడి రావడమే లేదని దాని గురించి మాట్లాడే వారే లేకుండా పోయారని విమర్శించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎవరా విషసర్పం?



...రాబాద్,తొలివెలుగు:

...ెంట్ ఒక్కటే ఇండస్ట్రీలో ...బెడుతుందని అన్నారు ...హన్బాబు.మాఅసోసియేషన్ ...కల్లో గెలుపొందిన మంచు ... తన ప్యానల్ ప్రమాణ ...ారం అనంతరం మోహన్ ... సంచలనవ్యాఖ్యలు చేశారు. బెదిరింపులకు కళాకారులు ఎవరూ భయపడరనీ,టాలెంట్ ఎవరిసొత్తూకాదనిచెప్పుకొచ్చారు. నేను ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడతాను.రాజకీయాల్లో కంటే టాలీవుడ్లో పాలిటిక్స్ ఎక్కువయ్యాయన్నారు.బలవంతమైన సర్పము చలిచీమల చేతచిక్కి అంటూ..బలవంతుడు ఓడిపోక

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కర్రలు లేచాయ్.. తలలు పగిలాయ్



కర్నూలు,తొలివెలుగు:

అదే పద్ధతి..అంతే హింస.. దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు ఈ సారి కూడా అంతే జోష్లో జరిగాయి. తాజా సమరంలో 97మంది తీవ్రంగా గాయపడ్డారు.వారిలో నలుగురిపరిస్థితివిషమంగా ఉంది. ఇక ఈ సమరంలో గాయపడిన వారిని ఆలూరు,ఆదోని ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు. పోలీసులు చేసిన హెచ్చరికలను ఆంక్షలను పక్కకు పెట్టిమరీ ఇరవై నాలుగు గ్రామాల ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. మల్లేశ్వర స్వామి విగ్రహాలను తీసుకెళ్ళే సమయంలో ఒక్కో గ్రామం వారు అడ్డుపడగా..మరో గ్రామం వారు దానికి రక్షణగా నిలుస్తూ ప్రతి సంవత్సరం కూడా ఈ సమరం జరుపుతూ ఉంటారు.రాత్రి 12 గంటలకు స్వామివారి కళ్యాణం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అదో తప్పుల తడక

ఢిల్లీ, తొలివెలుగు:

**ప్రపంచ ఆకలి సూచిపై అభ్యంతరం!**
**భారత ప్రతిష్టను దెబ్బతీసేలా !**
**శాస్త్రీయంగా లేని అధ్యయనం**
**పోషకాహార లోపం నిర్ధారణ ఎలా?**
**కరోనాకాలంలో ఆహార పంపిణీ చేశాం**

ప్రపంచ ఆకలి సూచికలో భారత్ ర్యాంక్ మరింత దిగజారిపోయిందంటూ వెలువడిన నివేదికపై కేంద్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ర్యాకింక్స్ కోసం ఉపయోగించిన విధానం ఏమాత్రం శాస్త్రీయంగా లేదనిఅభిప్రాయపడింది. నివేదికనుచూసి తాము దిగ్భ్రాంతికి గురైనట్టు తెలిపింది. ప్రపంచ ఆకలి సూచికను ప్రచురించిన సంస్థలు..సర్వే సమయంలో శ్రద్ధ వహించినట్టుగా కనిపించడం లేదని ఆక్షేపించింది.సర్వే కోసం ఉపయోగించిన ప్రశ్నావళి కూడా సమర్థనీయంగా లేదని కేంద్రం



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## భగ్గుమన్న..

# మెగా ఫ్యాన్స్

హైదరాబాద్,తొలివెలుగు: మా కొత్త అధ్యక్షుడు మంచు విష్ణు ప్రమాణస్వీకారం సందర్భంగా మోహన్ బాబు వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో దుమారం రేపుతున్నాయి.డైరెక్ట్ గా మెగా ఫ్యామిలీ పేరు చెప్పకపోయినా మోహన్ బాబు పరోక్షంగా మెగా ఫ్యామిలీనే టార్గెట్ చేసారంటూ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలు హిట్,ఫ్లాఫ్ అవుతుంటాయని..మేము అంతమంది, ఇంత మంది ఉన్నాం అని బెదిరించినా భయపడకుండా ఓటు వేసి విష్ణును గెలిపించిన మా సభ్యులకు కృతజ్ఞతలు అని మోహన్ బాబు అన్నారు.అంతే కాకుండా విష సర్పాలు,చలిచీమల అంటూ కథ కూడా చెప్పారు. ఇవన్నీ కూడా మెగా ఫ్యాన్స్కు కోపం తెప్పిస్తున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఉగ్ర కుట్ర..

శ్రీనగర్, తొలివెలుగు:

జమ్మూకాశ్మీర్ ప్రశాంతంగా ఉండటాన్ని పాకిస్థాన్ తట్టుకోలేకపోతోంది. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు తర్వాత తన దుర్బుద్ధిని తరచూ చాటుకుంటూనే ఉంది.జమ్మూ కాశ్మీర్ ప్రజలను భారత్ వేధిస్తోందని అంతర్జాతీయ వేదికలపై మొసలి కన్నీరు కార్చే ప్రయత్నం చేసింది. అయితే ఇండియాను అధికారికంగా అప్రతిష్టపాలు చేయడానికి చేసిన ప్రయత్నాలన్నీ కూడా బెడిసికొట్టడంతో..ఇప్పుడు దొంగ దెబ్బ తీసేందుకు పాకిస్థాన్ కుట్రలు పన్నుతోంది.పాకిస్తానీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐ జమ్మూ కాశ్మీర్లో భారీ దాడులకు పన్నాగం పన్నుతోంది. జమ్మూకాశ్మీర్లోని వివిధ భద్రతా విభాగాలతో పాటు కశ్మీరి పండిట్లను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేయబోతున్నట్టుగా తెలిసింది.వారితో పాటు బీజేపీ,ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘాలతో పాటు,భారత ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే జర్నలిస్టులపై కూడా కుట్ర పన్నినట్టుగా సమాచారం అందింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/